

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 193 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 13, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# అబద్ధాలతో.. అందలమెక్కుతున్నారు!




ప్రభుత్వాలు పతనమయ్యేదే అబద్ధాలతో

అబద్ధాలాడుతున్న అధికారులు బ్రతకడం వేస్ట్

ఆంధ్ర కూటమి ప్రభుత్వం అబద్ధాలకోరు

ప్రజలను మోసగిస్తున్న మహాముదురులెవరు

ఎన్ని అబద్ధాలు ఆడితే అంత గొప్పోళ్ళు అయిపోతున్నారు

రాజకీయ నాయకుల అబద్దాలకు ప్రపంచ రికార్డులు సరిపోవు

మోస్ట్ డర్టీయస్ట్ పోలిటీషియన్స్ మోస్ట్ అబద్ధాలు ఆడతారు

కార్మికులపై కక్షలు పెంచుకున్న కూటమి ప్రభుత్వం

సంబరాలతో సరిపెట్టుకుంటున్నారు

అభివృద్ధి అంటే గిట్టని నాయకులే అబద్దలాడుతారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజలను పదేపదే మోసగించడం ప్రభుత్వాలకు అలవాటుగా మారిపోయిందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.కార్మికులను మోసగించడం కూడా ప్రభుత్వాలు అద్భుతమైన కళాత్మకతలాగా అనుభూతిని పొందుతున్నారని ఎద్దేవచేశారు.గదే మోసం,గదే దగుల్బాజీ తనం ప్రదర్శిస్తూ ప్రజలను అత్యున్నత స్థాయిలో మోసం చేస్తున్నారని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఆకాశమంత అబద్దాలతో ముందుకు దూసుకుపోతున్నారని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రతిపక్షాలు ఏది మాట్లాడిన పూర్తిగా తప్పుపడుతూ వాళ్లపై విరుచుకుపడుతున్నారని పోలీస్ అధికారులచే కేసులు కట్టించడంలో గాని ప్రశ్నిస్తున్న వాళ్లను అణిచివేయడంలో గాని ప్రైవేట్ వ్యక్తులతో దాడులు చేయించడంలో గాని దేశవ్యాప్తంగా కూటమి ప్రభుత్వమే

- మిగతా 2లో..

## జర్నలిజం లక్ష్యాలు జనాలకు మేలు చేయాలి

అల్టిమేట్ గా ప్రజాసేవ కోసమే పని చేయాలి

రక్షణ కొరకు ప్రత్యేకమైన ప్రణాళికలను ఏర్పరచుకోవాలి

ప్రతి పుట్టినరోజు నూతనమైన గర్వాన్ని అనుభూతిగా పొందాలి

ప్రజాసేయస్సుకు మించిన సంపద ఈ లోకంలో లేదు

సమస్యల పట్ల సుదీర్ఘ పోరాటం చేయాలి

ప్రజాసేవలో బలంగా ఎదగాలి

జన్మదినం సందర్భంగా డాక్టర్ బరిగెల శివను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2





## కన్నుల పండుగగా పుట్టినరోజు వేడుకలు

ఘనంగా నిర్వహించబడిన డాక్టర్ బరిగెల శివ జన్మదిన వేడుకలు

సన్నిహితుల స్నేహబంధం ఎంతో గొప్పది

స్నేహితుల మధ్య జన్మదిన వేడుకలు జరిపించబడ్డాయి

అందరి ఆదర అభిమానాలు పొందుకుంటున్న డాక్టర్ బరిగెల శివ

8



## గొప్పదైన ఆశయంతో గర్వంగా జీవించు

సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడం జర్నలిజం లక్ష్యం

ప్రజల తరపున నిలబడడం అనేది గొప్ప అనుభూతినిస్తుంది

జర్నలిజంలో సత్యాన్ని ఎంచుకున్నందుకు అభినందిస్తున్నాను

ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి

ప్రమాదకరమైన సమాజంలో ప్రతిదీ ఒక ప్రత్యేకమైన టాస్కే

వరంగల్ పోలీస్ బాస్ ఆశీస్సులు... నా జన్మదినానికి ప్రత్యేక గౌరవం

డాక్టర్ బరిగల శివను ఆశీర్వదించిన వరంగల్ పోలీస్ బాస్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వెన్నెల హత్య కేసులో బిగ్ ట్విస్ట్ : ముగ్గురు పోలీసు అధికారులు సస్పెండ్







**బెంగళూరు జై భీమ్ న్యూస్ : బెంగళూరు**

నగరంలోని కదుగోడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చిన్నారి హత్య కేసు ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీసింది. తల్లి, ఆమె ప్రియుడు కలిసి చిన్నారిని హత్య చేసిన ఈ కేసులో ముగ్గురు పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తులో లోపాలున్నాయని తేలడంతో, ఆ ముగ్గురు పోలీసు అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. వెన్నెల అనే ఈ చిన్నారి మార్చి నెలలో మరణించింది. ఆ సమయంలో ఈ కేసును అసహజ మరణ నివేదిక (యు డి ఆర్ )గా కేసు నమోదు చేశారు. అంటే, మరణం చుట్టూ అనుమానాస్పద పరిస్థితులు ఉన్నప్పటికీ, దీనిని హత్య కేసుగా పరిగణించలేదు. అందువల్ల, పోలీసుల దర్యాప్తులో లోపాలున్నాయని అంటున్నారు.

**కేసులో దర్యాప్తు లోపం, ముగ్గురు అధికారులు సస్పెండ్**

ప్రస్తుతం, మరిన్ని వివరాలు మరియు అనుమానాల దృష్ట్యా, ఈ కేసును జూన్ 4న హత్య కేసుగా నమోదు చేశారు. చిన్నారి మృతిపై సరైన దర్యాప్తు జరపాల్సిన అధికారులు మొదటి నుంచీ ఈ కేసును సరిగ్గా దర్యాప్తు చేపట్టకపోవడం ఇప్పుడు పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. దర్యాప్తులో లోపానికి ఇదే కారణమని ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు.

**ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్‌పై సస్పెన్షన్**

ఈ లోపం నేపథ్యంలో, కదుగోడి పోలీస్ స్టేషన్‌కు చెందిన అప్పటి ఇన్‌స్పెక్టర్ రంగస్వామి, పీఎస్‌ఐ నింగరాజు, హలేష్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారిపై శాఖాపరమైన స్థాయిలో తదుపరి విచారణ జరుపుతామని నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. అధికారులు ఎందుకు సకాలంలో చర్యలు తీసుకోలేదు, వారి ఉద్దేశం ఏమిటి, అది నిర్లక్ష్యమా లేక మరేదైనా కారణమా అనే విషయాలను పోలీసులు ఇప్పుడు వివరంగా పరిశీలిస్తున్నారు. ఈ కేసు తదుపరి దర్యాప్తును ఇప్పుడు మరో అధికారికి అప్పగించారు.

# 25 నుంచి ఇంటింటి సర్వే గణన

**సర్ ప్రక్రియకు పార్టీలన్నీ సహకరించాలి**

**రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

ఈ నెల 25 నుండి జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందజేసి సర్వే కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ ఎన్నికల కమిషనర్ సి. సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం బి ఆర్ కె భవన్ లోని సిఇఓ కార్యాలయంలో ఎస్ఐఆర్ పక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సిఇఒ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను తొలగించి స్వచ్ఛమైన ఓటరు జాబితాను తయారు చేసేందుకే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి అన్ని రాజకీయ పార్టీల వారు రాష్ట్రంలో సజావుగా నిర్వహించేందుకు తమ సహాయసహకారాలు అందజేయాలని సిఇఓ కోరారు. ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా ఈనెల 25 నుండి జులై 24 వరకు ఇంటింటి సర్వే గణన ప్రారంభం కానునందున బిఎల్ఒలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందిస్తారని, వీటిని పూరించే విషయంలో రాజకీయ పార్టీలు వారి బిఎల్ఎ ద్వారా సరైన విధంగా ఎన్యుమరేషన్ పక్రియను పూర్తి చేసేందుకు సహకారాలను అందించాలని, ఇందుకు సంబంధించి బిఎల్ఎలకు తగిన అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్ పై ప్రజలకు ఎలాంటి అపోహలు, అనుమానాలు కలుగకుండా ప్రజలకు తమవంతు బాధ్యతగా ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరిగే సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తెలెత్తకుండా సహకరించాలని కోరారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

**అర్హుల ఓట్లు తొలగకుండా జాగ్రత్త పడాలి**

**కార్యకర్తలకు మంత్రి జూపల్లి సూచన**

**కొల్లాపూర్,జూన్12(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సర్ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటరు జాబితాల సవరణ పక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదుతో చేయాలన్నారు. తప్పులకు ఆస్కారం లేకుండా ఓటరు జాబితాను రూపొందించడంలో బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారధులుగా పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో మెగా శానిటైజేషన్

**ములుగు,జూన్12(జై భీమ్ న్యూస్):**

జిల్లా కేంద్రమైన ములుగులోని షెడ్యూల్ వర్గానికి చెందిన ఓ బాలికల వసతి గృహంలో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో 'మెగా శానిటేషన్ డ్రైవ్' చేపట్టారు. మరో రెండు రోజుల్లో పాఠశాలలు, వసతి గృహాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు విషపు పురుగులు, కీటకాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు సురక్షిత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# అబద్ధాలతో అందలమెక్కుతున్నారు

మొదటి పేజీ తరువాయి

మొదటి వరుసలో ఉంటుందని తెలుగు ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారన్నారు. నేటికి తెలంగాణ నీళ్లను నిధులను నియమకాలను దోచుకుంటున్నారని ఇప్పటికీ తెలంగాణలో ఆంధ్ర ఉద్యోగుల శాతం పెరుగుతుందని స్థానికత ఆధారంగా కాకుండా తెలంగాణలో స్థిరపడ్డ స్థిరత్వాన్ని బట్టి ఉద్యోగాలలో గాని నిధుల సంపాదనలో గాని తెలంగాణలో ఆంధ్రప్రభావం పూర్తిగా పెరిగిపోతుందని తప్పు పట్టారు.మొన్నటికి మొన్న ఆంధ్ర స్టీల్ ప్లాంట్లో సుమారుగా 18 వేల మంది కార్మికులు పనిచేస్తుండగా పదివేల మంది కార్మికులను తొలగించి ఆంధ్ర ప్రభుత్వం అణిచివేత ఎంత దారుణంగా ఉంటుందో నిరూపించాలన్నారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్లో ఎనిమిది మంది కార్మికులు మరణించగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున గాని కేంద్ర ప్రభుత్వం తరఫున గాని చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తుండడమే కాకుండా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కార్మికులను కార్మికుల కుటుంబాలను తెలుగు ప్రజలను దబాయిస్తూ మాట్లాడడం మనోవేదనకు గురిచేసిందని దుయ్యపడ్డారు.ప్రజల నమ్మకాన్ని బలపరుస్తామని అధికారంలోనికి వచ్చిన ప్రభుత్వం ప్రజలను ఇంతలా మోసగిస్తూనే ప్రతిరోజు అబద్ధాలతో కూడిన హామీలను ఇస్తూపోతూనే ఉందని దానిని ప్రతిరోజు గమనిస్తున్న ప్రతిపక్ష నేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడుతూ కూటమి ప్రభుత్వం ఆగడాలను కూటమి ప్రభుత్వం అబద్దాలను కూటమి ప్రభుత్వం పరిపాలనలోని లోపాలను కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం సామాన్యులను అణిచివేస్తున్న విధానాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులచే ఇతర పార్టీల నాయకులను దాడులు చేయిస్తుండడం కూటమి ప్రభుత్వం క్రైస్తవ, ముస్లిం కులస్తులను ఏ విధంగా దాడులకు పాల్పడుతుందో వాటన్నిటిని ఎప్పటికప్పుడు ఆంధ్ర ప్రజలకే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగు ప్రజలకు తెలిసే విధంగా చేస్తున్నాడని ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని క్షుణ్ణంగా ప్రజలకు తెలియజేయడం కోసం లెక్కకు లేనన్ని పత్రిక సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వం కొనసాగిస్తున్న పరిపాలన విధానాల పట్ల పూర్తి అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే శుక్రవారం రోజు ఆంధ్రవ్యాప్తంగా నిరసనలకు శాంతియుత ధర్నాలకు పిలుపునిచ్చిన వైఎస్ఆర్సిపి పార్టీ క్షేత్రస్థాయిలో ఫలితాలను సాధించిందని ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా వైఎస్ఆర్సిపి జెండాలతో నిరసనలు మారు మోగిపోయాయని దీనిబట్టి చూస్తే కూటమి ప్రభుత్వం లెక్కలేనంత వ్యతిరేకతను మూటగట్టుకుంటుందన్నది స్పష్టంగా తెలిసిపోతుందన్నారు.

**ప్రజా విశ్వాసానికి వ్యతిరేక పాలన..**

సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన రాజకీయ నాయకుల పరిపాలన పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారని ఆంధ్ర పాలకుల పట్ల ప్రజా ఆదరణ సేకరణలో భాగంగా సమీకరిస్తున్న విషయాలను పోస్ట్ చేస్తున్న అంశాల పట్ల పెద్ద ఎత్తున ప్రజలు వ్యతిరేకతను కనపరుస్తున్నారన్నది సోషల్ మీడియా రూఢిగా రుజువుతుందని తెలిపారు.అబద్దాలతో ప్రజల్ని మోసగించవచ్చునేమో గాని ఆత్మగౌరవాన్ని మోసగించుకోలేమన్నది అధికార పార్టీ నాయకులు పసిగట్టకపోవడం బాధాకరమన్నారు.ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఎన్నికలయ్యాక అధికారంలోనికి రాగానే ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రతిరోజు అబద్దాలతో ప్రభుత్వాన్ని నడపడం కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం తగదన్నారు.దేశవ్యాప్తంగా మణిపూర్ తర్వాత బీహార్ తర్వాత ఉత్తరప్రదేశ్ తర్వాత మతాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేసే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంపై స్థాయికి చేరిపోతుందని ఇంచుమించు మణిపూర్ లాంటి పరిస్థితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనిపిస్తుండడం వాటిని రాజకీయ నాయకులు బలపరుస్తూ ప్రేరేపించడం ప్రజలందరూ చూస్తుండగానే జరిగిపోతుందని గుర్తు చేశారు.ప్రజలకు న్యాయం చేయాలని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను విచక్షణ రహితంగా కిరాతకంగా దాడులు చేయిస్తూ చంపిస్తున్నారని పోలీస్ అధికారుల ముందే వేల సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ఇతర పార్టీల కార్యకర్తలను నాయకులను క్రూరంగా దాడులు చేస్తున్నారని మరి ముఖ్యంగా క్రైస్తవులను తీవ్రస్థాయిలో దాడులు చేయడమే కాకుండా వారు నిర్మించుకున్న సంఘాలను వాళ్ళు చేసుకుంటున్న దేవుని పరిచర్యలను పూర్తిగా నిర్మూలిస్తూ న్యాయస్థానాలతో సంబంధం లేకుండా చట్టాలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులు అండతో ప్రభుత్వ పెద్దల సహకారంతో అంతుచిక్కని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఇదంతా కూటమి ప్రభుత్వ నాయకుల కుట్రేనని వివరించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబును చిత్రహింసలు పెట్టిన విధానం రాష్ట్ర ప్రజలందరితో పాటు దేశ ప్రజలు కూడా గమనించారన్నది మర్చిపోవద్దన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధివిధానాలపై తీవ్రమైన ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తుండగా కూటమి ప్రభుత్వ పెద్దలు మంత్రులు నాయకులు పొద్దున లేచినది మొదలుకొని జగన్ పాట పాడుతూ,జగన్ ను విమర్శిస్తూ ఆంధ్ర ప్రజలు కూటమి ప్రభుత్వం వైపే ఉన్నారని పెద్ద ఎత్తున ప్రచారాలు చేసుకుంటున్నారని తెలిపారు.కార్మికులు మొదలుకొని ఆటో డ్రైవర్ల మొదలుకొని కూలి పని చేసుకునే సామాన్యులు మొదలుకొని మహిళలు సబ్బండ వర్గాలు కూటమి ప్రభుత్వం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నది వాస్తవమైన విషయమని ఆంధ్ర కూటమి ప్రభుత్వం ప్రజలపై కొనసాగిస్తున్న అహంకారపు పరిపాలన విధానం బట్టబయలు చేస్తుందన్నారు.దేశంలోనే అత్యంత సీనియర్ నాయకుడని చెప్పుకునే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ పరిపాలనలో చేసిన దుర్మార్గపు పనులన్నీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధారాలతో సహా బయట పెట్టాడని అయినప్పటికిని కూటమి ప్రభుత్వ పెద్దలను ఏమాత్రం మార్పు రాకపోవడం కనీసం సహజసిద్ధమైన నాయకులుగా కొనసాగడానికి ఏమాత్రం అంగీకారం తెలుపకపోవడం ఆంధ్ర ప్రజలను తీవ్రంగా మోసగించడమేనని గుర్తుచేశారు.

**కూటమి గెలుపులో కోట్ల అనుమానాలు..**

2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీపై ఆంధ్ర ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్న వేళ వాటన్నిటిని పటాపంచలు చేస్తూ ఆంధ్ర ప్రజలు ప్రభుత్వాన్ని ఆశీర్వదించారని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారని ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రజాప్రతినిధులు ఏ ఏ నియోజకవర్గాలలో ఎన్నేసి ఓట్ల మెజార్టీతో గెలిచారు అనేది మాత్రం స్పష్టంగా తెలుపలేకపోతున్నారని పైగా ఆంధ్రప్రదేశ్లో నమోదు చేయబడిన ఓట్ల శాతంపై ఇప్పటికీ తీవ్రమైన అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయని వాటన్నింటిని నివృత్తి పరచడానికి జాతీయ ఎన్నికల కమిషన్ గాని రాష్ట్ర ఎన్నికల కమిషన్ గాని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రజా ప్రతినిధులు గాని ఏమాత్రం సాహసం చేయలేకపోతున్నారనేది వాస్తవమన్నారు.ప్రజలను పాలించే విధానం ఇదేనా అంటూ ఆంధ్రప్రదేశ్లో పెద్ద ఎత్తున దుమారం రేగుతుందని కేవలం ఒకే ఒక్క నాయకుడైన మాజీ ముఖ్యమంత్రిని ఎదుర్కోలేక 164 మంది శాసనసభ్యులు రెండు పదుల సంఖ్యలో మంత్రులు కావలసినన్ని అబద్ధాలతో కాలయాపన చేస్తూ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తుండడం ఆంధ్ర ప్రజలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై కొండంత విశ్వాసాన్ని పెంచుకుంటున్నారని దీన్ని బట్టి చూస్తే కూటమి ప్రభుత్వమే ఆంధ్ర ప్రజలను సరైన విధానంగా పరిపాలించలేక మాజీ ముఖ్యమంత్రి జగన్ వైపు ఆంధ్ర ప్రజలందరినీ మొగ్గు చూపే విధంగా ప్రయత్నిస్తున్నారని ఎక్కడ చూసినా కూటమి ప్రభుత్వ పాలనలో పూర్తిగా అణిచివేత ప్రజావ్యతిరేక విధానాలు అబద్దాలతో కూడిన పరిపాలననే కొనసాగిస్తున్నారని వాటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అప్పులు చేస్తుండడం ఆంధ్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని గుర్తుచేస్తూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం గెలిచిన విధానంపై కోట్లాదిమంది ప్రజలు ఎక్కడలేని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పరిపాలిస్తున్న విధానాన్ని దేశంలో చాలా రాష్ట్రాలు పాటిస్తున్నాయని మొత్తం మీదుగా ప్రజాసేవను మర్చిపోయి ప్రజాభివృద్ధిని మరిచిపోయి ప్రజలకు సేవ చేయాల్సిన విధానాలను మరిచిపోయి ఎక్కువ శాతం ప్రజలను నయవంచనకు గురి చేసే విధానాలను మాత్రమే అవలంబిస్తూ ఆచరణలోంచి తీసుకొస్తూ ప్రజావిశ్వాసాన్ని పూర్తిగా కోల్పోతున్నారని అలాంటి ప్రభుత్వాలకు అలాంటి ప్రజాప్రతినిధులకు అలాంటి నాయకులకు త్వరలో తెలుగు ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్పడానికి పూర్తిస్థాయిలో సంసిద్ధులవుతున్నారని అధికారం ఉంది కదా అని ఎలా పడితే అలా చలాయిస్తూ ప్రజలను మోసగిస్తే సరిపడదని,రాజకీయ పరిజ్ఞానాన్ని, రాజకీయ అనుభవాన్ని, రాజకీయ చాణక్యతను, రాజకీయ చతురతను, ప్రజాసేవకు సరైన విధానంగా ఉపయోగించకపోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో కూటమి గెలుపుపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశమైన అమెరికా ఇంటెలిజెన్స్ విభాగము ఆంధ్రప్రదేశ్ ఎన్నికల విభాగంపై తీవ్రమైన ఆరోపణలు చేయడమే కాకుండా ఆధారాలను బయటపెడుతూ కూటమి ప్రభుత్వం అక్రమంగా గెలిచిందని ప్రపంచానికి తెలిసేలా చెప్పిందని అయినప్పటికిని ఏమాత్రం జడుసుకోకుండా,ఏమాత్రం సరైన విధంగా ఆలోచన చేయకుండా ప్రభుత్వాలు అనుకున్నదే కొనసాగిస్తామని మొండిపట్టుతో ఉంటే ప్రజలు వాళ్లు చూపించే మొండితనాన్ని ఎదుర్కోవాల్సిన రోజు తిరిగి పాతాళానికి పోవాల్సి వస్తుందని పక్కగా గమనించాలన్నారు.

# గొప్పదైన ఆశయంతో గర్వంగా జీవించు

**సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడం జర్నలిజం లక్ష్యం**

**ప్రజల తరఫున నిలబడడం అనేది గొప్ప అనుభూతినిస్తుంది**

**జర్నలిజంలో సత్యాన్ని ఎంచుకున్నందుకు అభినందిస్తున్నాను**

**ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి**

**ప్రమాదకరమైన సమాజంలో ప్రతిదీ ఒక ప్రత్యేకమైన టాస్కే**

**వరంగల్ పోలీస్ బాస్ ఆశీస్సులు... నా జన్మదినానికి ప్రత్యేక గౌరవం**

**డాక్టర్ బరిగల శివను ఆశీర్వదించిన వరంగల్ పోలీస్ బాస్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**

**వరంగల్ పోలీస్ శాఖ జై భీమ్ న్యూస్:-**

ప్రజల కష్టాలను తూడువడం కోసం పోలీసులు ఎంతగా శ్రమిస్తారో అంతే స్థాయిలో జర్నలిస్టులు పేదల పక్షాన నిలబడగలరని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ జన్మదిన సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మనస్ఫూర్తిగా అభినందించి తన దీవెనలను అందించారు. సమాజంలో జరుగుతున్న ప్రతి సమస్య పట్ల,ప్రతి సంఘటన పట్ల జర్నలిస్టులు లోతైన అవగాహన లోతైన అధ్యయనం చేస్తూ సమాజాన్ని మేల్కొల్పే దిశగా ముందుకు సాగడం ఎంతో ఆత్మవిశ్వాసాన్ని బలపరుచుకోగలమని పోలీస్ బాస్ సూచించిన గౌరవప్రదమైన సూచనలను తన జీవితంలో మర్చిపోలేనని జై భీమ్ సంస్థల చైర్మన్ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ సీపి కార్యాలయంలో పోలీస్ భాసును కలిసి తన ఆశీస్సులు తీసుకోవడం జీవితంలో మర్చిపోలేని అనుభూతిగా గర్వపడుతున్నానని తెలిపారు.పోలీస్ బాస్ ఆలోచనలు సమాజం పట్ల ఎంత ఉన్నతంగా ఉన్నాయో సుమారుగా 40 నిమిషాల పాటు జరిగిన సుదీర్ఘమైన సమావేశంలో తన జీవితంలో మరిచిపోలేని అద్భుతమైన సూచనలను, సలహాలను,జర్నలిజంలో పరిజ్ఞానంతో కూడిన మెలకువలను నేర్చుకున్నానని




మనస్ఫూర్తిగా అభినందించారు.పోలీస్ బాస్ ప్రత్యేకతను కొనియాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో సాటిలేని అధికారిగా తన పరిజ్ఞానం అంతా రంగరించుకుంటూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తిరుగులేని అధికారిగా ముందుకు సాగుతూ ఉండడాన్ని ప్రత్యేకంగా చూడాలన్నారు.ఎంతో సామర్థ్యంతో పాటు మరెంతో నిజాయితీని కనపరుస్తుందనే వరంగల్ ప్రజలు పోలీస్ సేవలను ఎక్కువ స్థాయిలో పొందుకోగలుగుతున్నారని అదంతా కేవలం పోలీస్ బాస్ చొరవేనని కొనియాడారు.అలాంటి మహోన్నత అధికారి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సమర్థవంతమైన నాయకత్వం వహిస్తున్న సీనియర్ ఐపీఎస్ అధికారి, వరంగల్ పోలీస్ బాస్ సన్ ప్రీత్ సింగ్ నా జన్మదిన సందర్భంగా ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం నాకు ఎంతో గర్వకారణంగా నిలిచిందని తెలిపారు.ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ వంటి ఉన్నత అధికారి ఆశీస్సులు అందుకోవడం నా జీవితంలో ఒక మరపురాని ఘట్టం.సమాజ సేవ, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన, దళిత-బహుజన హక్కుల కోసం నేను చేస్తున్న పోరాటానికి ఆయన అందించిన అభినందనలు నాకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచాయి.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ బాస్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,వారి ఆశీస్సులతో మరింత ప్రజాసేవకు అంకితమవుతానని తెలియజేస్తున్నాను అన్నారు.

# జర్నలిజం లక్ష్యాలు జనాలకు మేలు చేయాలి

అల్టిమేట్ గా ప్రజాసేవ కోసమే పని చేయాలి

రక్షణ కొరకు ప్రత్యేకమైన ప్రణాళికలను ఏర్పరచుకోవాలి

ప్రతి పుట్టినరోజు నూతనమైన గర్వాన్ని అనుభూతిగా పొందాలి

ప్రజాసేయస్సుకు మించిన సంపద ఈ లోకంలో లేదు

సమస్యల పట్ల సుదీర్ఘ పోరాటం చేయాలి

ప్రజాసేవలో బలంగా ఎదగాలి

జన్మదినం సందర్భంగా డాక్టర్ బరిగెల శివను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ జై భీమ్ న్యూస్:**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ బరిగెల శివను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మనస్ఫూర్తిగా దీవించారు. జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వక పలకరించి తన జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశీర్వాదాలు పొందడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించిందని తెలిపారు. సమాజంలో వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుకూలమైన ప్రణాళికలు వేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించే అంశమైన బడిబాట విద్యార్థులకు చేయూతనిచ్చిన ప్రభుత్వ బడి పిల్లల బంగారు తల్లిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ఎనలేని సేవలు కొనసాగిస్తున్నారని అలాంటి స్ఫూర్తిని అలాంటి కర్తవ్యాన్ని పునికి పుచ్చుకొని జర్నలిజంలో కొనసాగించడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. సమాజ సేవ, ఆత్మగౌరవ ఉద్యమం, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం చేస్తున్న నా ప్రయాణానికి జిల్లా కలెక్టర్ ఆశీర్వాదం మరింత ప్రేరణనిచ్చిందని తెలిపారు. ఈ ఆత్మీయ పలకరింపులో భాగంగా వారి సాదర స్వాగతం, అభినందనలు నాకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్య శారదకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. - డాక్టర్ బరిగెల శివ, ఫౌండర్,చైర్మన్, జై భీమ్ టీవీ, "ఆత్మగౌరవం -- సామాజిక న్యాయం -- బాబాసాహెబ్ ఆశయాలే మా మార్గం".

# జూన్ 21న తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం

ఉద్యమకారులంతా పాల్గొని విజయవంతం చేయాలి: డా. పిడమర్తి రవి



**హన్మకొండ, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డా. పిడమర్తి రవి డిమాండ్ చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ డా. చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. పిడమర్తి రవి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి ఉద్యమించిన ఉద్యమకారులను గౌరవించేందుకు ఈ నెల 21న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సాయంత్రం 4 గంటలకు తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేశవరావు కమిటీని స్వాగతిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం, గుర్తింపు కార్డులు, పెన్షన్ వంటి హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కో-చైర్మన్ తోట హరీష్, కేయూ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సాదు రాజేష్, నాయకులు బొల్లికొండ వీరేందర్, బొనగాని యాదగిరి గౌడ్, నాగరాజు పటేల్, శ్యామ్ గౌడ్, తిరుపతి రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఈడీపీ కోర్సులతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి

పింగళి మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం



**హన్మకొండ, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఉన్నత విద్యను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడంలో అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు (ఏఈడీపీ) కీలక పాత్ర పోషిస్తాయని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అన్నారు. హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏఈడీపీ కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ, సంప్రదాయ డిగ్రీ విద్యతో పాటు పరిశ్రమల్లో ప్రత్యక్ష శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడం ఈ కోర్సుల ప్రత్యేకత అని తెలిపారు. తరగతి గదిలో పొందే సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని పరిశ్రమల అనుభవంతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థులు ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తయారవుతారని పేర్కొన్నారు. పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం వల్ల ఆత్మవిశ్వాసం, వృత్తి నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యాలు పెరుగుతాయని వివరించారు. ఏఈడీపీ కోర్సుల్లో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పాఠ్య ప్రణాళిక, "ఎర్న్ వైల్ యు లెర్న్" విధానంలో స్టైఫెండ్ పొందే అవకాశం, ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యాలు, 12 నెలల వరకు పని అనుభవం వంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. డిగ్రీ పూర్తయ్యే సమయానికే విద్యార్థులు విద్యార్హతతో పాటు పరిశ్రమ అనుభవాన్ని కూడా పొందగలరని అన్నారు. 2026--27 విద్యా సంవత్సరానికి కళాశాలలో బీఎస్సీ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, బీఎస్సీ డైరీ అండ్ పౌల్ట్రీ మేనేజ్‌మెంట్, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్, బీకాం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ వంటి ఏఈడీపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించే ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి గల విద్యార్థులు దోస్త్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, ఏఈడీపీ ఇన్‌చార్జ్‌లు డా. సుమలత, డా. రేణుక, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిప్పర్ కిందపడి తల్లి మృతి

కొడుకుకు తీవ్ర గాయాలు

**రంగారెడ్డి,జూన్12(జై భీమ్ న్యూస్):**

గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి చెందగా.. కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం బేకరి కంచకు చెందిన భారతమ్మ (45), ఆమె కొడుకు అఖిల్(16)తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆకుల మైలారంలోని ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తున్నారు. దారిలో ఎదురుగా వచ్చే మరో టిప్పర్‌కు దారి వదలడానికి టిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేశాడు. బైక్‌పై వచ్చిన తల్లి, కుమారుడు టిప్పర్ వెనుక భాగంలో బైక్‌ని ఆపారు. ఇది గమనించని డ్రైవర్ టిప్పర్‌ని వెనక్కి తోలాడు. ఈ క్రమంలో భారతమ్మ టిప్పర్ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. అఖిల్ రెండు కాళ్లపై నుంచి టిప్పర్ చక్రం వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని హుటాహుటిన నగరంలోని ఆసుపత్రికి తరలించారు. అఖిల్ ఇటీవల పదో తరగతి పూర్తి చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ చెప్పారు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాడ్లాపూర్ రైతులకు మద్దతుగా బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్ చౌరస్తాలో, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని అడ్డుకుని, అరెస్ట్ చేసిన పోలీసులు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇవ్వమని నిన్న అమరణ నిరాహారదీక్షకు దిగిన గ్రామ సర్పంచ్, రైతులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రైతులను పరామర్శించేందుకు వెళుతుండగా, మహేష్ రెడ్డిని అడ్డుకొని అరెస్ట్ చేసిన పోలీసులు. మేము ఏమైనా దొంగలమా మమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు అంటూ పోలీసులని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే.

# పరకాల ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ వెంకన్న





**పరకాల, జూన్ 12 / జై భీమ్ న్యూస్ :**

పరకాల ఆర్డీఓ డి.ఎస్. వెంకన్న శుక్రవారం పరకాల ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, డాక్టర్లు సమయపాలన పాటిస్తున్నారా, వైద్య సిబ్బంది పనితీరు ఎలా ఉందనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే మందుల లభ్యత, ఆసుపత్రి సామగ్రి, వైద్య పరికరాల పనితీరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీలో పరకాల నాయబ్ తహసీల్దార్ తదితర అధికారులు ఆర్డీఓ వెంట పాల్గొన్నారు.

# రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

విజేతల జాబితాలో ఖర్గే, తరుణ్ చుగ్

**న్యూఢిల్లీ,జూన్12(జై భీమ్ న్యూస్):**

రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# చిన్నారులకు చేయుతన్నివ్వండి

**బాల కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి**
**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత**
**చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం**
**చిన్నారుల భవిష్యత్ తరానికి బాటలు వేద్దాం**
**కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి**






**వరంగల్ జై భీమ్ న్యూస్:-**

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేడు డాన్ బాస్కో నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరంగల్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించ బడింది. శుక్రవారం నిర్వహించబడిన ఈ ర్యాలీ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి ప్రారంభమై శివనగర్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి ప్రతి చిన్నారికి విద్య హక్కును కల్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. బాలల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి పిలుపునిచ్చారు,బాల కార్మికులు అంటేనే బీదవాళ్ళని వాళ్లను ఆదుకోవడం కోసం బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని చాటిచెప్పారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం త్యాగం చేసుకోవాలని చూచించారు.భవిష్యత్ తరానికి అని ముత్యాలు లాంటి పిల్లలను దేశ భవిష్యత్తు నిర్మాణం కోసం త్యాగం చేసుకునే విధంగా తీర్చిదిద్దాలని బాలల హక్కులను రక్షించడం కోసం ప్రతి ఒక్కరం బాధ్యతగా నిలవాలని తెలిపారు.ఆకలి చావుల మధ్య అల్లాడిపోతున్న బాల కార్మికులు చదువులను పుస్తక పఠనాన్ని సమాజ జ్ఞానాన్ని పూర్తిగా మర్చిపోతున్నారని అలాంటి వాళ్లను వెతికి పట్టుకొని చక్కని విద్యాభ్యాసాన్ని అలవరింపజేస్తూ వాళ్ల జీవితాలలో వెలుగులు నింపాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు.బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం బాలలందరినీ బడికి పంపుదాం. బాలలందరినీ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుదాం బాల కార్మికులు లేని సమాజం మన ధ్యేయం కావాలని చిన్నారుల చేతులకు పనిముట్లు కాకుండా పుస్తకాలు అందించి వారి హక్కులను కాపాడుదాం అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి ఇంతెజార్ గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షకూర్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ (ఏహెచ్ టి) ఇన్‌స్పెక్టర్ రమేష్, సామాజిక కార్యకర్త మండల పరశురాములు, డాన్ బాస్కో కోఆర్డినేటర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. డాక్టర్ అనితా రెడ్డి. కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు.

# 3,4 జోన్ల పోలీసు సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించిన వరంగల్ సీపీ





**వరంగల్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

3,4 జోన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి సంబంధించిన శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి ఇన్‌చార్జ్ డీఐజీ, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం వరంగల్ రేంజ్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, అధికారులు తమ శాఖాపరమైన సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కమిషనర్‌కు సమర్పించారు. ముఖ్యంగా పదోన్నతులు, బదిలీలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు, సేవా అంశాలకు సంబంధించిన వినతులను ఆయన పరిశీలించారు. సిబ్బంది సమస్యలను ఓర్పుతో విన్న సీపీ, ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, సేవా భద్రతకు కమిషనరేట్ ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొని, సిబ్బంది వినతులను స్వీకరించి పరిష్కార చర్యలపై చర్చించారు. పోలీసు శాఖలో సిబ్బంది సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఇటువంటి గ్రీవెన్స్ సమావేశాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఉద్యోగుల హక్కులు సాధ్యం

**ఏఐయూఈసి సదస్సుకు కేయూ ఉద్యోగ సంఘాల హాజరు**
**ఉద్యోగుల జాతీయ సదస్సులో అదరగొట్టిన కేయూ ఎన్జీవో జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి**
**జాతీయ ఉద్యోగుల ఉద్యమాలకు చేయూతనివ్వాలి**
**జాతీయ నూతన విద్యా విధానంలోఉద్యోగుల పాత్ర కీలకమవ్వాలి**
**ఎన్జీవో ఉద్యోగులు సాంకేతిక పరిజ్ఞానంలో ఎదగాలి**
**జాతీయ స్థాయి ఉద్యోగ సంఘాల్లో ఎన్జీవో సంఘమే అతి పెద్దది**
**కలిసికట్టుగా పోరాడుదాం ఉద్యోగుల హక్కులను సాధించుకుందాం**
**విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల హక్కులు రక్షించబడాలి**
**కేయూఎన్జీవో జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి**




**అనంతపురం జై భీమ్ న్యూస్:-**

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో బోధనేతర ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కొరకు నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి పిలుపునిచ్చారు.విశ్వవిద్యాలయాలలో ఉద్యోగుల హక్కులకు భద్రతను కల్పించుకోవడం కోసం ఐక్య ఉద్యమాలతోనే జాతీయస్థాయిలో ఉద్యోగుల రక్షణ కొరకు పాటుపడగలమని, ఉద్యోగుల నాయకత్వపు పదవులలో ప్రావీణ్యతను సంపాదించుకోవడమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతూ ఉద్యోగుల హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.తెలంగాణ ప్రాంతం కాకతీయ విశ్వవిద్యాలయం నుండి జాతీయ ఎన్జీవో ఉద్యోగుల సదస్సులో పాల్గొన్న కేయూ ఉద్యోగ సంఘాల నాయకుడు వల్లాల తిరుపతి పలు ప్రాముఖ్యమైన అంశాలపై తన సందేశాన్ని ఇవ్వడం సమావేశంలో కీలకమైన గుర్తింపును పొందుకోగలిగిందని ఉద్యోగ సంఘాలు జాతీయ ఎన్జీవో ఉద్యోగ నేతలు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు బూర నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనంతపురం జూన్ 11, 12 తేదీ లలో జరిగిన జాతీయ సదస్సులో హాజరై వివిధ సమస్యలపై చర్చిచారు. ప్రధానంగా ప్రభుత్వ విశవిద్యాలయాల భోదనేతర ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ స్థాయిలో జరిగిన చర్చలో పలు రాష్ట్రాల నుండి విశవిద్యాలయాల ఉద్యోగ సంఘాల బాద్యులు పాల్గొన్నారు. భారతదేశంలో ఉన్నత విద్యలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతం విశ్వవిద్యాలయ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ అన్న అంశంపై ప్రధాన కార్యదర్శి వల్లలా తిరుపతి మాట్లాడుతూ భారతదేశ ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కీలకమైన పాత్రను పోషిస్తున్నాయి. ఇవి లక్షలాది మంది విద్యార్థులకు అందుబాటులో ఉండే, తక్కువ వ్యయంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. పరిశోధన, ఆవిష్కరణలు, సామాజిక చైతన్యం, జాతీయ అభివృద్ధికి ఇవి విశేషంగా దోహదపడుతున్నాయి. అయితే, తగిన నిధుల కొరత, మౌలిక సదుపాయాల లోపం, అధ్యాపక, భోదనేతర ఉద్యోగుల కొరత, కాంట్రాక్టు ఉద్యోగాలు పరిపాలనా పరిమితులు వంటి సమస్యలు వీటి సమర్థతను ప్రభావితం చేస్తున్నాయి. బలమైన సమానత్వాన్ని ప్రతిబింబించే ఉన్నత విద్యా వ్యవస్థ నిర్మాణానికి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడంతో పాటు విశ్వవిద్యాలయ ఉద్యోగుల హక్కులను పరిరక్షించడం అత్యంత అవసరం.

**ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ప్రాముఖ్యత**

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు అనేక కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. వివిధ సామాజిక, ఆర్థిక వర్గాలకు ఉన్నత విద్యను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం. పరిశోధన, ఆవిష్కరణలు జ్ఞాన సృష్టిని ప్రోత్సహించడం. ప్రాంతీయ అభివృద్ధి సామాజిక సమగ్రతకు తోడ్పడడం. విద్యా స్వేచ్ఛ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం. దేశాభివృద్ధికి అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం. విశ్వవిద్యాలయ మంజూరీ సంఘం ( యూజిసి), అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఈ) ప్రధాన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఈ లక్ష్యాల సాధనలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.

**ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు**

1. తగిన నిధుల కొరత

అనేక ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఆర్థిక పరిమితులను ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు పరిశోధన కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయి.

2. అధ్యాపక, భోదనేతర ఉద్యోగులు కొరత

అనేక పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల పని భారం పెరిగి విద్యా నాణ్యత తగ్గుతోంది.

3. కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగాలు

కాంట్రాక్టు సిబ్బందిపై అధిక ఆధారపడటం వల్ల ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ ప్రయోజనాలు ఉద్యోగులలో నిరుత్సాహం పెరుగుతున్నాయి.

4. మౌలిక సదుపాయాల లోపం

అనేక సంస్థల్లో తరగతి గదులు, డిజిటల్ సౌకర్యాలు, హాస్టళ్లు పరిశోధన కేంద్రాల ఆధునీకరణ అవసరం ఉంది.

5. పరిపాలనా పాలనా సమస్యలు

అధిక అధికార కేంద్రీకరణ అధికార యంత్రాంగంలో జాప్యాలు సంస్థల స్వయంప్రతిపత్తి సామర్థ్యాన్ని పరిమితం చేస్తున్నాయి.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతానికి చర్యలు

ప్రభుత్వ పెట్టుబడుల పెంపు ఉన్నత విద్యపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచాలి.

దీర్ఘకాలిక స్థిరమైన నిధుల వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పరిశోధన ఆవిష్కరణలకు ప్రత్యేక గ్రాంట్లను అందించాలి అధ్యాపకులు సిబ్బంది నియామకం. ఖాళీగా ఉన్న బోధనా బోధనేతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. పారదర్శక నియామక విధానాలను అమలు చేయాలి. అధ్యాపక, భోదనేతర ఉద్యోగులకు శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి పరిశోధన అవకాశాలను విస్తరించాలి. పరిశోధన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం. అంతరశాఖ అనువర్తిత పరిశోధనలకు అధిక నిధులను కేటాయించాలి. విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు పరిశోధన సంస్థల మధ్య సహకారాన్ని పెంపొందించాలి. ఆధునిక ప్రయోగశాలలు పరిశోధన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలి. డిజిటల్ పరివర్తన డిజిటల్ విద్యా వేదికలు ఇంటర్నెట్ సదుపాయాలను మెరుగుపరచాలి. ఆన్లైన్ వనరులు, జర్నల్స్ డేటాబేస్లకు విస్తృత ప్రాప్యత కల్పించాలి. సాంకేతిక ఆధారిత బోధన, భోదనేతర ఉద్యోగులకు పరిపాలనను ప్రోత్సహించాలి సంస్థాగత స్వయంప్రతిపత్తి జవాబుదారీతనం. విద్యా పరిపాలనా స్వయంప్రతిపత్తిని పెంపొందించాలి. పారదర్శకత భాగస్వామ్యంతో కూడిన పాలనా వ్యవస్థను బలోపేతం చేయాలి. విద్యా స్వేచ్ఛకు భంగం కలగకుండా పనితీరు ఆధారిత మూల్యాంకన వ్యవస్థలను అమలు చేయాలి.

**విశ్వవిద్యాలయ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ**

అధ్యాపకులు, పరిశోధకులు, పరిపాలనా సిబ్బంది సహాయక సిబ్బంది ఉన్నత విద్యలో కీలక భాగస్వాములు. ఉద్యోగ భద్రత తాత్కాలిక కాంట్రాక్టు నియామకాలపై అధిక ఆధారపడటాన్ని తగ్గించాలి. అవసరమైన సందర్భాలలో న్యాయమైన క్రమబద్ధీకరణ విధానాలను అమలు చేయాలి. సేవా నిబంధనలను పారదర్శకంగా నిర్వహించాలి.సముచిత వేతనాలు సంక్షేమ ప్రయోజనాలు వేతన సవరణలను సకాలంలో అమలు చేయాలి.పెన్షన్, ఆరోగ్య సంరక్షణ, బీమా పదవీ విరమణ ప్రయోజనాలను అందుబాటులో ఉంచాలి.సమాన పనికి సమాన వేతనం అందించాలి. సురక్షిత సమగ్ర పని వాతావరణం వివక్ష వేధింపుల నిరోధక విధానాలను కచ్చితంగా అమలు చేయాలి.ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలను బలోపేతం చేయాలి. లింగ సమానత్వం సమగ్రతను ప్రోత్సహించాలి.విద్యా స్వేచ్ఛ, వృత్తిపరమైన హక్కులు. బోధన, పరిశోధన, ప్రచురణ స్వేచ్ఛను రక్షించాలి. సంస్థాగత నిర్ణయాలలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. వృత్తిపరమైన సంఘాలు, సమిష్టి ప్రాతినిధ్యానికి మద్దతు ఇవ్వాలి. సామర్థ్యాభివృద్ధి పదోన్నతులు. ప్రతిభ అనుభవం ఆధారంగా పదోన్నతులకు అవకాశాలు కల్పించాలి. నిరంతర అభ్యాసం, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించాలి. సదస్సులు, వర్క్ షాప్స్ శిక్షణ కార్యక్రమాలలో పాల్గొనడానికి మద్దతు ఇవ్వాలి.

**విధానపరమైన సూచనలు**


1. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం సమగ్ర జాతీయ విధానాన్ని రూపొందించాలి.
2. ఉన్నత విద్య పరిశోధనలకు ప్రభుత్వ నిధులను పెంచాలి.
3. అధ్యాపకులు భోధనేతర సిబ్బంది ఖాళీలను ప్రాధాన్య ప్రాతిపదికన భర్తీ చేయాలి.
4. కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కార్మిక రక్షణలను బలోపేతం చేయాలి.
5. వేతన సంఘాల సిఫార్సులు సేవా ప్రయోజనాలను సకాలంలో అమలు చేయాలి.
6. జవాబుదారీతనాన్ని కొనసాగిస్తూ సంస్థాగత స్వయంప్రతిపత్తిని పెంపొందించాలి.
7. పాలనా వ్యవస్థల్లో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.
8. డిజిటల్ మౌలిక సదుపాయాలు,పరిశోధన వ్యవస్థలలో పెట్టుబడులను పెంచాలి.
9. అన్ని విశ్వవిద్యాలయ ఉద్యోగులకు సామాజిక భద్రత సంక్షేమ చర్యలను బలోపేతం చేయాలి.
10. ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, ఉద్యోగుల సంఘాలు పౌర సమాజం మధ్య సహకారాన్ని ప్రోత్సహించాలి.

**ఏఐయుఇసికి సలహాలు..**

భారతదేశ సామాజిక, ఆర్థిక శాస్త్రీయ పురోగతికి బలమైన ప్రభుత్వ విశ్వవిద్యాలయ వ్యవస్థ అత్యంత కీలకం. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతానికి నిరంతర పెట్టుబడులు, మెరుగైన పాలన, పరిశోధనా సామర్థ్య విస్తరణ అధిక స్వయంప్రతిపత్తి అవసరం. అదే సమయంలో, ఉన్నత విద్యా సంస్థల విజయానికి పునాది అయిన విశ్వవిద్యాలయ ఉద్యోగుల హక్కులు, గౌరవం సంక్షేమాన్ని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమైనది. ఈ రెండు లక్ష్యాలను సమన్వయంతో సాధించడం ద్వారా భారతదేశం మరింత సమగ్రత, ఆవిష్కరణ, ప్రపంచ స్థాయి పోటీతత్వం కలిగిన ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించగలదు.ఈ జాతీయ సదస్సు అధ్యక్షులు హోత సెక్రటరీ జనరల్ అజన్ ఘోష్, నిర్వాహక విశ్వవిద్యాలయం ఎస్ కెయూ అధ్యక్షులు తిమ్మప్ప కెయూ కార్యవర్గం యూనుస్, ఉపాధ్యక్షులు ఎత్తిరాజుల సతీష్ బాబు,జాయింట్ సెక్రటరి తాటి దామోదర్ కోశాధికారి, కృష్ణవేణి, గుమ్మయ్య, అంకుష్, మొగిలి, తిరుమల్ సింగ్, వలిపాషా, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులంటే భరోసా, భయం రెండూ ఉండాలి: వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, 12 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**




పోలీసులంటే సాధారణ ప్రజలకు, బాధితులకు భరోసా, నమ్మకం కలిగించడంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి భయం కలిగించేలా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌స్పెక్టర్ చేరాలు శుక్రవారం సీపీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన సీపీ సన్ ప్రీత్ సింగ్, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి, ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు భద్రత, న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని సీపీ పేర్కొన్నారు.

# "నాయకుడి ముసుగులు - మోడీ జీ వైఖరి" ప్రారంభం: నాయకత్వం అనుకరణ కాదు

**వరంగల్ జై భీమ్ న్యూస్:-**

నాయకత్వం అనేది కేవలం పదవిని పొందడమే కాదు, అది ఒక జవాబుదారీ. దేశాన్ని ముందుకు నడిపించే దృక్పథం, ప్రజల హృదయాలలో నమ్మకం నింపే సద్భావం, సమస్యలను పరిష్కరించే తెలివి - ఇవన్నీ ఒక నాయకుడి నిజమైన అస్త్రాలు. కానీ నేటి రాజకీయాల్లో మనం చూసేది వేరే చిత్రమే. ఒకవైపు మహానాయకులుగా గుర్తింపు పొందిన నేతల గుణాలను అనుకరించాలనుకునే ప్రయత్నం, మరోవైపు ఆ లక్షణాలు నిజంగా తనలో లేనివాడిగా మిగిలిపోవడం. ఈ వ్యతిరేకతే నేటి నాయకత్వంపై ప్రజలలో అనుమానం, అసంతృప్తి పెంచుతోంది.

**మహానాయకుల ప్రతిరూపమా? లేక ముసుగా?**


జవహర్‌లాల్ నెహ్రూ లాగా దేశానికి దూరదృష్టి గల నాయకుడిగా కనిపించాలనే ఆశ ఉండొచ్చు. కానీ నెహ్రూ సైన్స్, టెక్నాలజీ, విద్యా రంగాలపై పెట్టిన ప్రాధాన్యతను మోడీ జీ కొనసాగించలేకపోయారు. "డిజిటల్ ఇండియా" అన్న నినాదం వినిపించినా, అసలు పునాది అయిన శాస్త్రీయ దృక్పథం, మానవవాద ఆలోచన నేటి పాలనలో గోచరించదు. లాల్ బహదూర్ శాస్త్రి లాంటి సాదాసీదా, నిజాయితీ గల వ్యక్తిత్వాన్ని అనుకరించాలనిపించినా, ఆ నిజమైన సరళత, స్వచ్ఛమైన హృదయం లోపించిపోతుంది. శాస్త్రి గారు "జై జవాన్ -- జై కిసాన్" అన్న నినాదంతో రైతు, సైనికుడిని సమానంగా నిలబెట్టారు. కానీ నేటి రైతు ఆందోళనలు ఎవరూ మరచిపోలేదు. ఇందిరా గాంధీ లాంటి ఐరన్ లేడీ ఇమేజ్ కావాలనిపించినా, అణచివేత, కఠినమైన నిర్ణయాల వెనుక ఉండే బాధ్యత, ధైర్యం మాత్రం కనిపించదు. అధికారాన్ని కాపాడుకునేందుకు చేసిన కఠిన చర్యలకన్నా, ప్రజల కోసం చేసిన త్యాగం గుర్తింపు తెస్తుంది. రాజీవ్ గాంధీ లాగా ఆధునిక భారతానికి విజన్ కలిగిన నాయకుడి స్థానంలో నిలబడాలనుకున్నా, ఆయన లాంటి టెక్నాలజీ దూరదృష్టి, భవిష్యత్‌ను ముందుగానే చూచే కళ్ళు మోడీ జీకి లేవు. "5 ట్రిలియన్ ఎకానమీ" అన్న నినాదం మాటల్లోనే మిగిలిపోయింది. పీవీ నరసింహారావు లాంటి తెలివితేటలు, కఠిన సమయాల్లో దేశానికి ఆర్థిక సంస్కరణలు అందించే దూరదృష్టి లేకుండా, కేవలం ప్రదర్శనలతో ప్రజల దృష్టిని ఆకర్షించడం తప్ప మరేదీ జరగలేదు. డాక్టర్ మన్మోహన్ సింగ్ లాంటి పాండిత్యం, చదువుతో కూడిన తెలివితేటలు లేకపోయినా, మోడీ జీని భక్తుల వర్గం "విశ్వగురు"గా కీర్తించడం రాజకీయ నాటకంగా మారింది. అటల్ బిహారీ వాజ్‌పేయి లాంటి వాక్చాతుర్యం, కవిత్వ సౌందర్యం లేకపోయినా, భజన బృందాల కీర్తనలతో తనకంటూ ఒక ఇమేజ్ కట్టబెట్టించుకుంటున్నారు.

**ప్రచారం - వాస్తవం..**

నాయకత్వం అన్నది ప్రచారంతో నిలబడదు. కానీ మోడీ యుగం మాత్రం ప్రచారమే ప్రధాన ఆయుధంగా మారింది. సోషల్ మీడియా సైన్యం, జయజయధ్వానాలతో "విశ్వగురు భారత్" అనే భావనను నాటుతున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే --- నిరుద్యోగం పెరిగిపోతోంది, విద్యా రంగం వెనుకబడుతోంది, ఆరోగ్య రంగంలో అసమానతలు పెరుగుతున్నాయి. గుజరాత్ మారణహోమం అనే మచ్చ ఎప్పటికీ చెరగదు. ఒక నాయకుడు ప్రజలను కలుపుకోవాల్సినప్పుడు, విభజనల ద్వారా లాభం పొందే ప్రయత్నం చేశాడనే ముద్ర చరిత్రలో మిగిలిపోతుంది. అంతర్జాతీయ వేదికలపై "గ్లోబల్ లీడర్"గా కనిపించినా, దేశీయంగా అల్లర్లు, అసమానతలు పెరిగిపోతున్నాయన్నది వాస్తవం.

**మోడీ జీ, వారసత్వం - ప్రశ్నార్థకం**

మోడీ జీ అనేక విధాలుగా "మహానాయకుల ముసుగు" ధరించి, వారిని అనుకరించాలనుకున్నా, ఆ ముసుగుల వెనుక ఖాళీ మాత్రమే కనిపిస్తోంది. నెహ్రూ లాంటి జ్ఞానం లేదు. శాస్త్రి లాంటి సింప్లిసిటీ లేదు. ఇందిరా లాంటి ధైర్యం లేదు. రాజీవ్ గాంధీ లాంటి విజన్ లేదు. నరసింహారావు లాంటి తెలివి లేదు. మన్మోహన్ సింగ్ లాంటి పాండిత్యం లేదు. వాజ్‌పేయి లాంటి వాక్చాతుర్యం లేదు. అయినా, భజన బృందాల జయజయధ్వానాలతో "విశ్వగురు"గా ప్రచారం సాగుతోంది.




**ముగింపు చరిత్ర తీర్పు**

ప్రజలు కొంతకాలం మోసపోవచ్చు, కానీ చరిత్ర ఎప్పటికీ మోసపోదు. మోడీ జీని భక్తులు ఎంతగా కీర్తించినా, ఆయనను గుర్తుంచేది గుజరాత్ మారణహోమం, ప్రజల మధ్య విభజన విత్తిన నాయకుడు అన్న ముద్రే. దేశానికి అవసరం నెహ్రూ లాంటి విజన్, శాస్త్రి లాంటి నిజాయితీ, నరసింహారావు లాంటి తెలివి, మన్మోహన్ సింగ్ లాంటి జ్ఞానం, వాజ్‌పేయి లాంటి వాక్చాతుర్యం. కానీ ముసుగులు ధరించడం కాదు, ఆ విలువలను ఆచరించడం మాత్రమే ప్రజల మనసుల్లో నిజమైన నాయకుడిగా నిలబెడుతుంది. చివరికి ప్రచారం మిగిలిపోదు, కేవలం సత్యమే నిలుస్తుంది.

## బడిబాట కార్యక్రమంలో భాగంగా విస్తృత అవగాహన కార్యక్రమం

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూరు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎం.పి.పి.ఎస్. మోత్కూరు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి డోర్ టు డోర్ కాన్వాసింగ్ చేపట్టి, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్యా సౌకర్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులు కూడా ప్రారంభమైనట్లు తల్లిదండ్రులకు తెలియజేశారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రత్యేకంగా ఒక ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ మరియు ఒక ఆయాను ప్రభుత్వం నియమించినట్లు వివరించారు. చిన్నారుల సంరక్షణతో పాటు ఆటల ద్వారా అభ్యాసాన్ని అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి అక్కడ పనిచేస్తున్న కార్మికులు, తల్లిదండ్రులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను వివరించారు. తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నామని చెప్పారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు మాట్లాడుతూ.. ఎం.పి.పి.ఎస్. మోత్కూరులో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభమైన ప్రీ-ప్రైమరీ విభాగం ద్వారా చిన్నారులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నామని, గ్రామ ప్రజలంతా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యను అభ్యసించడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు, మండల విద్యాధికారి వెంకట్, మోత్కూరు గ్రామ సర్పంచ్ ఆనంద్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## ప్రభుత్వ నిబంధనల మేరకు ఎన్వోసీలు జారీ చేయాలి

**ఖనిజ బ్లాకుల వేలానికి ముందు అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**హన్మకొండ, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని కలర్ గ్రానైట్, బ్లాక్ గ్రానైట్, కంకర ఖనిజ బ్లాకులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్వోసీలు) జారీ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మైనింగ్, రెవెన్యూ, అటవీ, సాగునీటిపారుదల, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ముందస్తు వేలం కమిటీ (ప్రీ-ఆక్షన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం అమలులో ఉన్న మైనింగ్ లీజులు, ఖనిజ బ్లాకుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు రామాచారి ఖనిజ బ్లాకుల వేలానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల్లోని గ్రానైట్, ఇతర ఖనిజ బ్లాకులకు సంబంధించిన ప్రతిపాదనలను అన్ని ప్రమాణాల ప్రకారం పరిశీలించి తహసీల్దార్లు ఎన్వోసీలు జారీ చేయాలని సూచించారు. ఖనిజ వనరుల సక్రమ వినియోగం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన రెవెన్యూ సమీక్ష సమావేశంలో భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, సర్వే, ఎస్ఐఆర్ అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూకు సంబంధించిన దరఖాస్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా వేగంగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, పరకాల ఆర్డీవో డి.ఎస్. వెంకన్న, సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ రాంప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, వివిధ శాఖల అధికారులు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.





## పచ్చని భవిష్యత్తుకు విద్యార్థులే రాయబారులు: కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, పచ్చని భవిష్యత్తు నిర్మాణానికి వారే నిజమైన రాయబారులని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో "పర్యావరణ పరిరక్షణ -- ప్లాస్టిక్ వాడకం నివారణ" అంశంపై నిర్వహించిన అభినందన సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన వ్యాసరచన, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో చెట్లు నాటడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాయు, నీటి కాలుష్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం అవసరమన్నారు. పాఠశాలలను హరిత పాఠశాలలుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీవో ప్రతినిధులను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ప్రభుత్వంతో పాటు సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యమైతేనే పచ్చని తెలంగాణ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాల డెయిరీ విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్



**హన్మకొండ, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు డీఆర్‌డీఏ, డెయిరీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో డీఆర్‌డీఏ, మహిళా డెయిరీ అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరకాలలో త్వరలో ప్రారంభం కానున్న మహిళా డెయిరీ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే పరకాల మహిళా డెయిరీని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు. పాల సేకరణ, ఉత్పత్తి, మార్కెటింగ్, నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డెయిరీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. డెయిరీ కార్యకలాపాల నిర్వహణలో సంబంధిత శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొంటూ, మహిళా సంఘాల భాగస్వామ్యంతో డెయిరీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ మేనేజర్ శ్రీను, డీపీఎం సరిత, పరకాల మహిళా డెయిరీ అడ్మిన్ మరియు ప్రొక్యూర్‌మెంట్ జనరల్ మేనేజర్ కృష్ణ, ప్రొడక్షన్, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సృజన్ కుమార్, ఏపీఎం దివాకర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

**సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనలో మంత్రి పొంగులేటి**

**ఖమ్మం,జూన్12(జై భీమ్ న్యూస్):**

విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖకు సంబంధించి అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు. ఇళ్లపై నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. రూ.9 కోట్ల వ్యయంతో మూడు సబ్‌స్టేషన్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన వారికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఖమ్మం ఘటన బాధిత బాలికకు అండగా ఉంటాం

## నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం: మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఖమ్మంలో అత్యాచార యత్నానికి గురై తీవ్ర గాయాలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం పరామర్శించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నిమ్స్ ఆసుపత్రిలో బాలికను పరామర్శించిన మంత్రి, ఆమె తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ తో మాట్లాడిన మంత్రి, బాలిక ఆరోగ్య పరిస్థితిపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. బాధితురాలికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని తగిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మంత్రి, భవిష్యత్తులో అవసరమయ్యే సహాయ సహకారాలను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఎలాంటి అవసరమైనా తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. అలాగే వారి జీవనోపాధి మెరుగుపడేందుకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూడా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మహిళలు, బాలికల భద్రత విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి దారుణ ఘటనలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా నిలిచి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంతో పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు ముందుకు రావాలి

## వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. సత్యశారద



**వరంగల్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద పిలుపునిచ్చారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్‌జీసీ), జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) -- సోయింగ్ టు గ్రోయింగ్ 2026" జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అత్యంత అవసరమన్నారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దాని ఎదుగుదలను పర్యవేక్షించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పర్యావరణ పోటీలో పాఠశాల, కళాశాల విద్యార్థులతో పాటు పరిశోధకులు, సాధారణ పౌరులు కూడా పాల్గొనవచ్చని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారు చేయడం, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొని వాటికి సంబంధించిన ఫోటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా పోటీలో భాగస్వాములు కావచ్చని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి యు. సుజన్ తేజ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సాంబశివరావు, ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ డా. కట్ల శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. హరిత వరంగల్ లక్ష్య సాధన కోసం జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటకం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో రైతులకు అధిక దిగుబడులు - శాస్త్రవేత్తల సూచన







## కోనాపురంలో జాతీయ ఆహార భద్రత పథకం కింద అవగాహన కార్యశాల

**చెన్నారావుపేట, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేపట్టడం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి, అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మమునూరు ఆధ్వర్యంలో, కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం సహకారంతో జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం) కింద చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన కార్యశాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్. సౌమ్య మాట్లాడుతూ, సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల ఎకరాకు మొక్కల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల భూమి వినియోగ సామర్థ్యం మెరుగుపడి అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. అధిక సాంద్రత సాగులో పంట కాలం తక్కువగా ఉండటం వల్ల రైతులు పత్తి పంట అనంతరం మరో పంటను సాగు చేసి అదనపు ఆదాయాన్ని సంపాదించవచ్చని వివరించారు. పంట మార్పిడి వల్ల నేల సారం కాపాడబడటంతో పాటు వ్యవసాయ వ్యయాలు కూడా నియంత్రణలో ఉంటాయని పేర్కొన్నారు. అలాగే యాంత్రీకరణకు ఈ పద్ధతి అనుకూలంగా ఉండటంతో కూలీల కొరత సమస్యను అధిగమించవచ్చని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం చెన్నారావుపేట మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి రైతులకు గులాబీ రంగు పురుగు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పత్తి పంటకు ప్రధాన శత్రువుగా మారిన గులాబీ రంగు పురుగును నియంత్రించేందుకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం, క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టడం, శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను అనుసరించడం అవసరమని తెలిపారు. అధిక సాంద్రత సాగు ద్వారా కూడా గులాబీ రంగు పురుగు ప్రభావాన్ని కొంత మేర తగ్గించవచ్చని వివరించారు. కార్యశాలలో పాల్గొన్న రైతులు అధిక సాంద్రత పద్ధతిపై పలు సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. విత్తనాల ఎంపిక, వరుసల మధ్య దూరం, ఎరువుల యాజమాన్యం, పురుగుమందుల వినియోగం, దిగుబడి పెంపు వంటి అంశాలపై శాస్త్రవేత్తలు శాస్త్రీయ సలహాలు, సూచనలు అందించారు. గతంలో ఈ పద్ధతిలో పత్తి సాగు చేసిన రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే అధిక దిగుబడులు సాధించినట్లు తెలిపారు. ఖర్చులు తగ్గడంతో పాటు ఆదాయం పెరిగిందని పేర్కొంటూ ఇతర రైతులు కూడా ఈ విధానాన్ని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో కోనాపురం సర్పంచ్ రాకేష్, ఉపసర్పంచ్ నరసింహులు, వ్యవసాయ విస్తరణ అధికారి శశికుమార్, కేవీకే యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయి చంద్తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అధిక సాంద్రత పత్తి సాగు భవిష్యత్తులో రైతులకు మరింత లాభదాయకంగా మారుతుందని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేవాదాయ శాఖ ఉద్యోగులు, అర్చకులకు మరిన్ని సంక్షేమ ప్రయోజనాలు





## 26 మంది ఈవోలకు పదోన్నతి ఉత్తర్వులు అందజేసిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, అర్చకులు, ఇతర సిబ్బందికి దక్కాల్సిన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 కార్యనిర్వహణ అధికారులుగా (ఈవోలు) పదోన్నతి పొందిన 26 మంది అధికారులకు మంత్రి కొండా సురేఖ ప్రమోషన్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు అమలవుతున్న పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను కూడా పెంచుతున్నట్లు ప్రకటించారు. మంత్రి మాట్లాడుతూ ఉద్యోగులు, అర్చకులు సంతృప్తిగా ఉంటేనే భక్తులకు మెరుగైన సేవలు అందించగలరని ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు. నిబంధనల ప్రకారం వారికి దక్కాల్సిన ప్రమోషన్లు, ఇతర ప్రయోజనాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలోని ఏడు జోన్ల పరిధిలోని 26 మంది ఈవోలకు పదోన్నతులు కల్పించడం అందులో భాగమేనన్నారు. దేవాలయాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు అవసరమైన అదనపు సిబ్బందిని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు. త్వరలో అసిస్టెంట్ కమిషనర్ నుంచి డిప్యూటీ కమిషనర్ స్థాయి పదోన్నతులతో పాటు మరిన్ని ఈవో ప్రమోషన్లు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా 'అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు' ద్వారా అమలవుతున్న రిటైర్మెంట్ గ్రాట్యుటీ, ఉపనయన గ్రాంట్, ఇంటి నిర్మాణ పథకం, విద్యా పథకం తదితర సంక్షేమ పథకాల కింద అందించే ఆర్థిక సహాయాలను పెంచుతున్నట్లు మంత్రి ప్రకటించారు. పెంచిన ప్రయోజనాలు 2026 ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలును మరింత పారదర్శకంగా, సులభతరం చేసేందుకు ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. గ్రీన్ ఛానల్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు నేరుగా అర్చకులు, ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా డిజిటల్ వ్యవస్థను అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశించారు. వర్షాకాలాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని దేవాలయాల పరిసరాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ఆలయాలను పచ్చదనంతో నింపేందుకు ఈవోల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ వి. హన్మంతరావు, తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ, వివిధ దేవాలయాల ఈవోలు, అర్చక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, అర్చకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంతో ఈవోలు ఆనందం వ్యక్తం చేయగా, సంక్షేమ పథకాల ప్రయోజనాల పెంపుతో అర్చకులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొంటూ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన కృష్ణవేణికి కేయూ అధికారుల అభినందనలు

**హన్మకొండ, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

మలేషియాలో జరిగిన 2వ ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించి తెలంగాణకు, దేశానికి గౌరవం తీసుకువచ్చిన క్రీడాకారిణి మాచర్ల కృష్ణవేణిను కాకతీయ విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు. మలేషియాలోని కౌలాలంపూర్లో జూన్ 2 నుంచి 5 వరకు నిర్వహించిన 2వ ఆసియా పారా ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు తరపున పాల్గొన్న కృష్ణవేణి కాంస్య పతకం సాధించి ప్రతిభ చాటారు. ఆమె విజయంపై కాకతీయ విశ్వవిద్యాలయం అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య, దివ్యాంగుల సెల్ డైరెక్టర్ డా. ఎ. రాజులు మాట్లాడుతూ కృష్ణవేణి సాధించిన విజయం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై పతకం సాధించడం ద్వారా కృష్ణవేణి యువతకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆమె కృషి, పట్టుదలతో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశానికి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, క్రీడా విభాగం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని కృష్ణవేణి విజయాన్ని అభినందించారు. ఆమె సాధించిన ఘనతతో విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో క్రీడల పట్ల మరింత ఆసక్తి, స్ఫూర్తి పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.




# ప్రమోషన్‌కు ముందు ఏసీబీ ఉచ్చు..!

**నర్సింహులపేట మాజీ ఎంపీఓపై అవినీతి ఆరోపణలు.. మండలంలో హాట్‌టాపిక్**

**హైద్రాబాద్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో ఏసీబీ ట్రాప్ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మండల అభివృద్ధి కార్యాలయానికి చెందిన మాజీ ఎంపీఓ ఏసీబీ వలలో చిక్కుకోవడం, అదే సమయంలో ఉన్నత పదవికి పదోన్నతి అవకాశాలు ఉన్నాయనే ప్రచారం స్థానికంగా ఆసక్తికర చర్చలకు దారితీసింది. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు అధికారులు లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన ఆపరేషన్ అవినీతి వ్యవహారాలపై మరోసారి దృష్టి సారించింది. ఈ ఘటనతో ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై ప్రజల్లో చర్చ మొదలైంది. స్థానికుల కథనం ప్రకారం, నర్సింహులపేట మండలంలో కొంతకాలంగా వివిధ పనుల కోసం ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు పక్కా సమాచారంతో రంగంలోకి దిగి ట్రాప్ నిర్వహించగా సంబంధిత అధికారి పట్టుబడ్డారని తెలుస్తోంది. మాజీ ఎంపీఓపై నమోదైన కేసు, లంచం స్వీకరణకు సంబంధించిన పరిస్థితులు, గతంలో వచ్చిన ఫిర్యాదులపై కూడా ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అధికారికంగా విచారణ కొనసాగుతున్నందున మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఘటనతో అవినీతికి పాల్పడే అధికారులకు గట్టి హెచ్చరిక వెళ్లిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత వహించాల్సిన అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంపొందించేందుకు, అవినీతిని అరికట్టేందుకు ఏసీబీ అధికారులు చేపడుతున్న చర్యలను స్థానికులు స్వాగతిస్తున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, దర్యాప్తు నివేదిక వెలువడిన తర్వాత మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.




# పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్‌ఓ డా. ఎస్.డి. రాంకుమార్**






**హన్మకొండ, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖ అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు.
హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్.డి. రాంకుమార్ శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య కేంద్రాల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ఆరోగ్య కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచాలని, ప్రజలకు అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, పరీక్షల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. స్లమ్ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలని సూచించారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేలా ఆరోగ్య పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామానికి వైద్య సేవలు చేరేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరిగేలా సేవలు అందించాలని కోరారు. ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా మాతా శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డా. రాంకుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకొని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా కార్యాచరణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్య శాఖ అధికారులు అదే లక్ష్యంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం భూముల కౌలు వేలం ప్రకటన విడుదల




**భీమదేవరపల్లి,12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవాదాయ భూముల కౌలు హక్కుల కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు ప్రకటించారు. దేవస్థానం పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల కౌలు హక్కులను 2026-27 సంవత్సరానికి కేటాయించేందుకు ఈ నెల 19న ఉదయం 10.30 గంటలకు దేవస్థానం కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో కొత్తకొండ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 12/2, 35, 37, 39, 42లలో ఉన్న మొత్తం పలు ఎకరాల భూములను కౌలుకు ఇవ్వనున్నారు. ఆయా భూములకు కనీస ధరను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా ధరావత్తు సొమ్ము చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. అత్యధిక ధర కోట్ చేసిన వారికి కౌలు హక్కులు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వేలం ద్వారా పొందిన కౌలు హక్కులు 2026 జూన్ 19 నుంచి 2027 జూన్ 18 వరకు అమల్లో ఉంటాయని వెల్లడించారు. వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని, నిబంధనలు పాటించని పక్షంలో దేవస్థానానికి వేలాన్ని రద్దు చేసే హక్కు ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఆసక్తి గల రైతులు, కౌలుదారులు వేలంలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోరారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు దేవస్థానం కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

# నగర జిమ్‌లలో స్టెరాయిడ్స్ వినియోగం

**యువతను పక్కదారి పట్టిస్తున్న ట్రైనర్లు**
**కఠిన చర్యలు తీసుకోవాలని సిపికి రాజాసింగ్ లేఖ**

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

మహానగరంలోని జిమ్‌లలో అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర సీపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. త్వరగా కండలు పెంచుకోవాలని యువతను కొందరు ట్రైనర్లు, కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ ఇంజెక్షన్ల వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇలాంటి జిమ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నగర సీపీని గోషామహల్ ఎమ్మెల్యే కోరారు. జిమ్‌లలో అనాబాలిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం, వినియోగం వేగంగా పెరుగుతోందని రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇది యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. స్టెరాయిడ్‌ల వాడకం వల్ల గుండె, కాలేయం, హార్మోన్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొందరు జిమ్ నిర్వాహకులు, ట్రైనర్లు అక్రమంగా ఈ ఇంజెక్షన్ల సరఫరాలో పాల్గొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ లేఖ ద్వారా తీసుకెళ్లారు. నగరంలోని జిమ్‌లపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీకి గోషా మహాల్ ఎమ్మెల్యే సూచించారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ల సరఫరా, పంపిణీ చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే నిందితులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. యువతకు స్టెరాయిడ్‌ల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. అక్రమ స్టెరాయిడ్ మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీని ఎమ్మెల్యే రాజా సింగ్ కోరారు. యువత ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని ఆ లేఖలో సీపీ సజ్జనార్‌కు ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు.

# హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం

**సిఎం రేవంత్ ప్రయాణిస్తున్న ఇండిగో బెంగుళూరుకు మళ్లింపు**

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా ఏర్పడ్డ ప్రతికూల వాతావరణంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న విమానాన్ని దారి మళ్లించారు. హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా దిల్లీ నుంచి శంషాబాద్ వస్తున్న విమానాన్ని బెంగళూరుకు డైవర్ట్ చేశారు. రేవంత్‌రెడ్డి సాయంత్రం 6.30 గంటలకు దిల్లీ నుంచి ఇండిగో విమానంలో బయలుదేరారు. హైదరాబాద్‌లో వర్షం కారణంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. చందానగర్, మియాపూర్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల, సనత్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, నారాయణగూడ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి.పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షానికి ప్రధాన రహదారిపైకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

# చిన్నారితో కలిసి భవనంపై నుంచి దూకిన యువతి

**తల్లి మృతి..చిన్నారికి తీవ్రంగా గాయాలు**

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని మియాపూర్ పీఎస్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చిన్నారితో కలిసి ఆరో అంతస్తు నుంచి దూకి మహిళ మృతిచెందింది. మయూరినగర్‌లో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈషా సాహూ (37) అనే మహిళ ఆరు నెలల కుమార్తెను తీసుకుని అపార్ట్‌మెంట్ ఆరో అంతస్తు నుంచి కిందికి దూకేసింది. ఈ ఘటనలో ఈషా అక్కడికక్కడే మృతిచెందగా.. చిన్నారికి స్వల్పగాయాలయ్యాయి. చిన్నారిని స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రెండో బిడ్డ జన్మించిన తర్వాత ఈషా తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం


**కఠినంగా వ్యవహరిస్తామని సిఎం సువేందు హెచ్చరిక**

**కోల్‌కతా,జూన్12(జై భీమ్ న్యూస్):**

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ విధ్వంసం, హింస, పోలీసులపై దాడులకు పాల్పడేవారిని ఉపేక్షించబోమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి గట్టి హెచ్చరిక చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని, కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అలాంటి ఘటనలు పునరావృతమైతే తనకంటే చెడ్డవాడు ఎవరూ ఉండరని హెచ్చరించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ, తమ ప్రభుత్వ ప్రాధాన్యతా క్రమాల్లో శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత కీలకమని చెప్పారు. సంఘ విద్రోహ శక్తులను ప్రభుత్వం అనుమతించే ప్రసక్తేలేదని, విధ్వంసకాండకు పాల్పడినా, చట్టాన్ని సవాలు చేసినా తీవ్ర పరిణామాలు తప్పవని అన్నారు. అలాంటి ఘటనలు పునరావృతమైతే తనకంటే చెడ్డవాడు ఉండడని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయని, వాటి వ్యవహారంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. పార్క్ సర్కస్, ఆసన్‌సోల్‌లో చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నా మొత్తంగా చూస్తే శాంతిభద్రతల పరిస్థితి చాలామటుకు అదుపులోనే ఉందన్నారు. మోదీ నాయకత్వం, గైడెన్స్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం స్వల్ప వ్యవధిలోనే కొన్ని పనులు పూర్తి చేసిందని అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వ ప్రయోజనాలు ఇప్పటికే ప్రజలకు అందడం మొదలైందని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు. సరిహద్దుల్లో బోర్డర్ మేనేజిమెంట్, సెక్యూరిటీ ప్రాజెక్టుల కోసం బీఎస్ఎఫ్‌కు భూములు అప్పగించామని, ఈ పక్రియ కొనసాగుతుందని చెప్పారు. చికెన్ నెక్ కారిడార్‌కు ఆనుకున్న ప్రాంతాల్లో ఫెన్సింగ్ పనులు మొదలయ్యాయని చెప్పారు.

# రాంగ్‌రూట్‌లో వచ్చిన జీహెచ్ఎంసీ ఉద్యోగులు.. అడ్డుకున్న కానిస్టేబుల్‌పై దాడి?

**బంజారాహిల్స్‌లో ఘటన కలకలం**




**హైద్రాబాద్, 12 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న జీహెచ్ఎంసీ ఉద్యోగులను అడ్డుకున్న కానిస్టేబుల్‌పై దుర్భాషలాడటంతో పాటు దాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలిసిన వివరాల ప్రకారం, జీహెచ్ఎంసీకి చెందిన ఓ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), ఏఎంఓహెచ్ విభాగానికి చెందిన ఓ అసిస్టెంట్ ద్విచక్ర వాహనంపై రాంగ్‌రూట్‌లో వెళ్తుండగా విధుల్లో ఉన్న కానిస్టేబుల్ శ్రీశైలం వారిని అడ్డుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించవద్దని సూచిస్తూ వాహనాన్ని నిలిపివేయాలని కోరారు. అయితే దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జీహెచ్ఎంసీ ఉద్యోగులు కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. అనంతరం దుర్భాషలాడుతూ విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కానిస్టేబుల్ శ్రీశైలంపై భౌతిక దాడికి కూడా పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటనతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, స్థానికులు, ఇతర పోలీసు సిబ్బంది జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, వాటిని ప్రశ్నించిన పోలీసు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కన్నుల పండుగగా పుట్టినరోజు వేడుకలు













## ఘనంగా నిర్వహించబడిన డాక్టర్ బరిగెల శివ జన్మదిన వేడుకలు

## సన్నిహితుల స్నేహబంధం ఎంతో గొప్పది

## స్నేహితుల మధ్య జన్మదిన వేడుకలు జరిపించబడ్డాయి

## అందరి ఆదర అభిమానాలు పొందుకుంటున్న డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ న్యూస్(వర్ధన్నపేట)

పుట్టినరోజు జ్ఞాపకాలను ప్రత్యేకథను మధురమైన చిరస్థాయి జ్ఞాపకాలుగా నిలుపుకోవడం కోసం ఎన్నో ఆనందమైన మధురాను సృతులను పొందుకుంటూనే ఎన్నో అడ్డంకులు ఎన్నో అవరోధాలు అడ్డుపడుతుండడం మానవ జీవితంలో మెరుగైన జ్ఞానాన్ని సంపాదించుకునేలా చేస్తుంది.శుక్రవారం జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ జన్మదిన వేడుకల సందర్భంగా తిర్మలాయపల్లి తన స్వగ్రామం తన గృహం నందు రాత్రివేళ స్నేహితుల మధ్య అంగరంగ వైభవంగా తన జన్మదిన వేడుకలు నిర్వహించబడడం బహుళ ఆనందాన్ని కలిగించింది.డాక్టర్ సుగుణాకర్ రాజ్,రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్ఎస్ రాజు,ఎర్రోళ్ల ప్రవీణ్,సాయికుమార్,వెంకట్, సాయి,వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షిబారాణి రాజేందర్, సర్పంచ్ రాజు, సుధాకర్,ఆనంద్,దేవేందర్,సురేష్, ఎల్లన్న,ఐలయ్య,నరసయ్య,కొమురయ్య,చరణ్,శివ,వంశీ రణధీర్,ఇతర కుటుంబ సభ్యులు పాల్గొనగా జరిగిన జన్మదిన వేడుకల్లో అందరి సమక్షంలో కేకు కట్ చేసి పుట్టినరోజు జ్ఞాపకాలను విషెస్ ను అందుకున్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ.జీవితంలో కొన్ని మధురమైన అనుభూతులను పొందుకోవడం కోసం నిజాయితీతో కూడిన త్యాగాలను చేసుకోవాలని తెలిపారు.ఎంత నిజాయితీగా మనం ముందుకు సాగిన అంతే వేగంగా మనల్ని వెనక్కి లాగే శక్తులు ఉంటాయని వాటన్నిటిని జాగ్రత్తగా పసిగడుతూ ముందుకు సాగాలని తన మిత్రుల సమక్షంలో అందరితో పంచుకున్నారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞుడనని,ప్రత్యేకంగా రుణపడి ఉండగలనంటూ తెలియజేశారు.